# కఠోపనిషత్తు

– డా. అంబడిపూడి వేంకట రాధేశ్యామ్

**ఉపోద్ఘాతము :**

కృష్ణయజుర్వేదంలోని తైత్తిరీయశాఖలో ముఖ్యమైనది ఈ కఠోపనిషత్తు. భగవత్పాద శంకరాచార్యులువారు భాష్యాలు వ్రాసిన పది ఉపనిషత్తులలో ఒక ముఖ్యమైన ఉపనిషత్తు. 108 ఉపనిషత్తులలో ముఖ్యమైన ఈ ఉపనిషత్తుది మూడో స్థానం. ఈ ఉపనిషత్తులో రెండు అధ్యాయాలు, ప్రతి అధ్యాయంలో మూడు వల్లులు ఉన్నాయి. మొదటి అధ్యాయం మొదటి వల్లిలో ఒక ఆఖ్యాయిక (కథ) ద్వారా గురువైన యమధర్మరాజు శిష్యుడైన నచికేతుడు ఆత్మజ్ఞానం పొందడానికి తగిన అర్హత కలిగి ఉన్నాడా, లేదా అనేది పరీక్షించడం గురించి చెప్పారు. మొదటి అధ్యాయం రెండవ వల్లిలో ఓంకార ఉపాసన గురించి బోధించిన తరువాత ఆత్మ ఎవరికి లభిస్తుందో తెలియచేసారు. మొదటి అధ్యాయం మూడవ వల్లిలో శరీరాన్ని రథంతో పోల్చి, సద్గురువును ఆశ్రయించి వివేకబుద్ధి అనే సారథితో ఆత్మజ్ఞానం పొందవచ్చునని వివరించారు. తరువాత రెండవ అధ్యాయం మొదటి వల్లిలో ఆత్మను దర్శించడానికి ఉన్న అవరోధములను చెప్పి, వాటిని దాటడానికి వివేకవంతుడు ఏం చేయాలో బోధించారు. రెండవ అధ్యాయం రెండవ వల్లిలో శరీరాన్ని పురంతో (పట్టణంతో) పోల్చి, మరణం తరువాత ఆత్మ ఏమవుతుందనేది చెప్పారు. రెండవ అధ్యాయం మూడవ వల్లిలో సంసార వృక్షం గురించి చెప్పి ఆత్మను ఎలా తెలుసుకోవాలో బోధించారు.

శాంతిపాఠం

ఓం సహనావవతు ! సహనౌ భునక్తు ! సహవీర్యం కరవావహై !
తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై !!

ఓం శాంతి: శాంతి: శాంతి:

## ప్రథమాధ్యాయము

### ప్రథమవల్లీ సారాంశము

స్వర్గఫలాలను కోరి వాజశ్రవసుడు తన ఆస్తినంతటిని దానం చేశాడు. అతనికి నచికేతుడనే పేరుగల ఒక పుత్రుడున్నాడు. ఋత్విక్కులకు దక్షిణగా ఇవ్వటానికి గోవులను తీసుకువస్తూండగా బాలుడైన నచికేతుడిలో ఒకవిధమైన శ్రద్ధ ప్రవేశించింది. ఈనే వయసు దాటిపోయి గడ్డి తినటానికి, నీళ్లు త్రాగటానికి కూడా శక్తిలేకుండా ఉన్నవి. వట్టిపోయి ఎందుకూ పనికిరాని ఈ ఆవులను దానం చేసేవాడు ఆనందము లేని లోకాలను పొందుతాడు. ''తండ్రీ... నన్ను ఎవరికి ఇవ్వబోతున్నావు?'' అని అతడు తండ్రిని రెండు మూడుసార్లు అడుగగా కోపం వచ్చిన తండ్రి ''నిన్ను మృత్యుదేవతైన యముడికి ఇస్తాను'' అని బదులు పలికాడు. సత్యమహిమను గుర్తించినవాడై నచికేతుని తండ్రి చివరికి తన కుమారుని యముని వద్దకు పంపుతాడు. కానీ ఆ సమయంలో యముడు ఇంట్లో లేడు. ఆయన రాకకోసం ఎదురుచూస్తూ నచికేతుడు మూడు రోజులు నిద్రాహారాలు లేకుండా ఎదురుచూసాడు. యముడు నచికేతునితో ఓ వేదజ్ఞానసంపన్నుడా నువ్వు అతిథివై నా ఇంట్లో నిరాహారిగా మూడు రాత్రులు గడిపావు కాబట్టి, వాటికి పరిహారంగా మూడు వరాలు కోరుకోమన్నాడు. సంతోషం నిండిన మనస్సుతో నా తండ్రి నన్ను గుర్తించి ఆదరించుగాక. ఇది నా మొదటి వరము అని పలికి, స్వర్గలోకంలో ఎలాంటి భయము లేదు. మృత్యుదేవా ! వృద్ధాప్యం వల్ల భయం

లేదు. ఆకలిదప్పులను సకల దు:ఖాలను అతిక్రమించి మానవుడు స్వర్గలోకంలో సుఖంగా వున్నాడు. యమరాజా స్వర్గానికి తీసుకుపోయే ఆ యజ్ఞం నీకు తెలుసు. నాకు ఆ యజ్ఞవిద్యను ఉపదేశించు. ఆ యజ్ఞంచేత స్వర్గకాములు అమరత్వం పొందుతారు. ఈ యజ్ఞరహస్యం రెండవ వరంగా కోరుకున్నాడు. శ్రద్ధగా ఆ అగ్నివిద్యను గ్రహించిన నచికేతుని విషయములో సంప్రీతుడైన ఆ యముడు **తవైవ నామ్నా భవితా యమగ్ని: అని** నాచికేతాగ్నిగా ఆ అగ్ని ప్రసిద్ధమవుతుందని వరము ఇచ్చాడు. ఇక మూడవ వరముగా నచికేతుడిలా అన్నాడు మానవుడు మరణించాక వచ్చే సందేహమిది. చనిపోయిన వ్యక్తి వున్నాడని కొందరంటారు. మరికొందరు లేదంటారు. నా వరాలలో ఇదే మూడవ వరముగా ఈ రహస్యమును తెలుపుము. దేవైరత్రాపి విచికిత్సతం పురా నహి సువిజ్ఞేయమణురేష ధర్మ: అని ఈ విద్య దేవతలకే దుర్విజ్ఞేయము కనుక మరొక వరముగా భూమిమీద సువిశాల సామ్రాజ్యం, అంతులేని వివిధ సంపదలు ఇవ్వగలను మరణరహస్యము మాత్రము తెలుపనని యముడు పలకగా, ఈ విషయాన్ని వివరించడానికి నీతో సమానుడైన ఆచార్యుడు ఎక్కడా లభ్యం కాదు. అందుచేత ఈ వరంతో సమానమైన వరం మరేదీ లేదనే నేను అనుకుంటున్నాను. అనంత కాలములో క్షణికమైన భోగాలు వద్దు. వరస్తు మే వరణీయ: స ఏవ !! అని నచికేతుడు తన ధృఢ జిజ్ఞాసను ప్రకటించటంతో మొదటి వల్లీ పూర్తి అగుచున్నది.

## ద్వితీయవల్లీ సారాంశము

నచికేతా! నువ్వు ప్రియంగా కనిపించే ప్రాపంచిక విషయాలను చక్కగా పరిశీలించి వాటన్నింటినీ పరిత్యజించావు. ఎందరో మానవులు మునిగి నశించే ప్రేయోమార్గంలో (సుఖభోగమార్గం) నువ్వు ప్రవేశించలేదు. అజ్ఞానము, జ్ఞానము అనే ఈ రెండూ విభిన్న గమ్యాలకు తీసుకుపోయేవి. అపారమైన అంతరం కలిగినవి. నచికేతుడు జ్ఞానాన్నే అన్వేషిస్తాడని నేను భావిస్తాను. ఎందుకంటే ఎన్ని విషయభోగాల

ప్రలోభాలైనా నిన్ను చలింపచేయలేక పోయాయి. గాఢమైన అజ్ఞానంలో కూరుకుపోయిన మూర్ఖులు. తామే ప్రజ్ఞావంతులూ, గొప్ప విద్వాంసులూ అనుకుంటూ.. గుడ్డివాళ్లచేత నడిపించబడే గ్రుడ్డివాళ్లలాగా తడబడుతూ మరల మరల నా వశమును పొందుచున్నారు. నువ్వు పొందిన ఈ జ్ఞానము తర్కము వలన, చర్చల వలన కలుగదు. సత్యనిష్ఠులకు సమర్థవంత ఆచార్యుడు బోధించితేనే అర్థం అవుతుంది. **ధృత్యా ధీరో నచికేతో త్య స్యాక్షీ: !!** ధీమంతుడవైన నువ్వు దృఢనిశ్చయంతో ఆశాశ్వతమైన విషయసుఖాలను తిరస్కరించావు అని యముడు పొగిడాడు. ధర్మాధర్మాలకూ, కార్యకారణాలకూ, భూత భవిష్యత్తులకూ కూడా భిన్నంగా నువ్వు దేని సాక్షాత్కరించుకున్నావో దాన్ని దయచేసి నాకు ఉపదేశించమని నచికేతుడు కోరగా, అన్ని వేదాలూ ఘోషించే గమ్యము, అన్ని తపస్సులూ ఉద్ఘాటించే గమ్యము దేన్ని కోరి సాధువులు బ్రహ్మచర్య జీవితం గడుపుతారో దాన్ని సంగ్రహంగా చెపుతున్నాను విను. **అదే ఓంకారం. ఈ అక్షరమే బ్రహ్మం. ఈ అక్షరమే సర్వోత్తమం** కూడా. ఈ అక్షరాన్ని తెలుసుకున్నవారికి సర్వమూ సిద్ధిస్తుంది. సూక్ష్మాతిసూక్ష్మమైన అణువుకంటే చిన్నదీ అయిన బ్రహ్మాండం కన్నా ఘనమైంది అయిన ఆత్మ ప్రాణుల హృదయాలలోనే వుంది. కామనారహితుడు, శోకరహితుడై ఇంద్రియాల, మనస్సు యొక్క పవిత్రత ద్వారా ఆత్మమహిమను సాక్షాత్కరించుకుంటాడు అని వివరించటముతో ఈ వల్లీ ముగుస్తుంది.

## తృతీయవల్లీ సారాంశము

తమ పుణ్య కర్మఫలాన్ని అనుభవిస్తూ, పరమమైన హృదాకాశంలోని బుద్ధియందు ప్రవేశించినవారు ఈ లోకంలో ఇరువురున్నారు. బ్రహ్మవిదులు వానిని వెలుగు నీడలని అంటారు. ఆత్మ దాన్ని అధిరోహించిన యజమాని. అలాగే శరీరం రథము. బుద్ధే సారథి. మనస్సే కళ్లెము. ఇంద్రియాలే గుర్రాలు. వాటి విషయాలే అవి పరుగుతీసే మార్గాలు శరీరము, ఇంద్రియాలు, మనస్సులతో కూడివున్న ఆత్మనే ప్రాజ్ఞులు భోక్తగా చెపుతారు. మనస్సును విచ్చలవిడిగా వదిలేసి సరైన జ్ఞానం లేకుండా

ఎవరైనా, ఎల్లప్పుడూ సంచరిస్తే.. అలాంటి వాని ఇంద్రియాలు సారథి అదుపుతప్పిన గుర్రాలవలె వశం తప్పిపోతాయి. అయితే ఎల్లప్పుడూ మనస్సును అదుపులో వుంచుకుని, సరైన జ్ఞానం కలిగి ప్రవర్తించే వాని ఇంద్రియాలు సారథివశంలో వుంటాయి. బుద్ధే సారథిగా గలవాడు, మనస్సనే కళ్లెము కల మానవుడు ప్రయాణగమ్యమైన విష్ణువుయొక్క పరమపదాన్ని చేరుకుంటాడు. ప్రాజ్ఞుడు వాక్కును మనస్సులోను, మనస్సును బుద్ధియందు, ఆ బుద్ధుని హిరణ్యగర్భునిలోనూ, ఆ హిరణ్యగర్భుని కూడా తుదకు పరమశాంతి అనే పరమాత్మయందూ క్రమంగా లయింపచేయాలి. ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరాన్ నిబోధత ! లేవండి! మేలుకోండి! శ్రేష్ఠమైన ఆచార్యులను ఆశ్రయించి ఆ ఆత్మను సాక్షాత్కరించుకోండి అనే పలుకులతో ఈ వల్లీ ముగుస్తుంది.

## ద్వితీయాధ్యాయము

### మొదటివల్లీ సారాంశము

స్వయంగా ఆవిర్భవించిన భగవంతుడు ఇంద్రియాలను దోషపూరితులుగా సృష్టించాడు. అందుచేత అవి బయటి విషయాలవైపు మాత్రమే పోగలవు. లోపల వున్న ప్రత్యగాత్మను అవి దర్శించలేవు. ప్రయత్నంతో ఎవరో ఒక ధీరుడు అమృతత్వాన్ని కోరి తన దృష్టిని లోపలికి మరల్చి అంతరాత్మను దర్శిస్తాడు. ప్రాణరూపంలో కనబడేది, పంచభూతాలతో సృష్టించబడింది, హృదయంలో ప్రవేశించి నివసించే బ్రహ్మని తెలుసుకుంటాడు. నిజంగా ఇదే ఆ ఆత్మ. మనస్సు ద్వారానే దీన్ని సాక్షాత్కరించుకోవాలి. అప్పుడే ఇక్కడ ఏ వైవిధ్యమూ వుండదు. ఇక్కడ వైవిధ్యం వున్నట్లు చూసేవాడు మరణం నుంచి మరణానికి పోతూవుంటాడు. అటువంటివారికి జనన, మరణాలు తప్పవు. బోటనవ్రేలి పరిమాణంగల పురుషుడు ఈ శరీరంలో నివసిస్తూ వుంటాడు. భూత, భవిష్యత్తులకు ఆయనే ప్రభువు. ఇది తెలిసి మానవుడు

భయపడదు. ఇదే ఆ ఆత్మ. ఆయన పొగేలేని జ్యోతి. సర్వకాలాలలోనూ ఆయన ఒకలాగే వుంటాడు. నిజంగా ఇదే ఆత్మ. శుద్ధమైన నీరు శుద్ధమైన నీటిలో పోయబడి శుద్ధముగానే ఎట్లుందో.. అలాగే ఆత్మ ఏకత్వాన్ని తెలుసుకున్న వాని ఆత్మ కూడా అవుతుంది.

## రెండవవల్లీ సారాంశము

జన్మరహితుడు, అకుంఠిత ప్రజ్ఞావంతుడు అయిన ఆత్మకు పదకొండు ద్వారాలుగల పట్టణం వుంది. ఆ ఆత్మను ధ్యానించిన వారికి దు:ఖం లేదు. అన్ని అజ్ఞానబంధాలనుండి విముక్తుడై జన్మమృత్యుబంధాలనుండి కూడా స్వేచ్ఛ పొందుతాడు. ఇదే నిజంగా అది. కొన్ని జీవాత్మలు శరీరంకోసం గర్భంలో ప్రవేశిస్తాయి. మరికొన్ని జీవాత్మలు చెట్టూ చేమలను ఆశ్రయిస్తాయి. అంతా వారివారి కర్మను అనుసరించి, జ్ఞానాన్ని అనుసరించి వుంటుంది. ఒకే ఒక అగ్ని ప్రపంచంలో ప్రవేశించి, అది మండించే పదార్థాన్ని పోలిన రూపాలనే ధరించినట్లు, అన్ని జీవులలోనూ వున్న ఒకే ఒక ఆత్మ తాను ప్రవేశించిన ఆయా వస్తువుల రూపాలనే ధరించి కనిపిస్తుంది. అంతేగాక వాటిని మించికూడా వుంటుంది. ఒకే వాయువు ప్రపంచంలో ప్రవేశించి, వివిధ రూపాలకు పోలిన రూపాలను ధరిస్తుందో, అలాగే సకల జీవుల హృదయాల్లోనూ వున్న ఒకే ఆత్మ తాను ప్రవేశించిన వివిధ రూపాలులాగా ఏవిధంగా కనిపిస్తుంది. యావత్ ప్రపంచానికే నేత్రుడైన సూర్యుడు.. చర్మచక్షువుల మాలిన్యాల వల్ల మలినుడు కానట్లే.. ప్రపంచానికి అతీతమైనది సకల జీవుల హృదయాల్లోనూ వున్నది అయిన ఆత్మ ప్రపంచపు దు:ఖాలవల్ల ఎంతమాత్రమూ మలినం కాదు. తమేవ భాంతమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి!! ప్రకాశించే అన్నీ వస్తువులు ఆ ఆత్మ ప్రకాశాన్ని అనుసరించే ప్రకాశిస్తాయి అని చెప్పటము తో ఈ వల్లీ ముగుస్తుంది.

## మూడవవల్లీ సారాంశము

ఈ సనాతనమైన అశ్వత్థవృక్షానికి వేర్లు పైకి వ్యాపించి వుంటాయి. కొమ్మలు కిందికి విస్తరించి వుంటాయి. ఇదే పరిశుభ్రమైంది. ఇదే బ్రహ్మ. దీనినే అమరం అని కూడా అంటారు. అన్ని లోకాలూ దీనియందే వున్నాయి. ఏదీకూడా, ఎవరూకూడా దీనిని అతిక్రమించలేరు. నిజంగా ఇదే ఆత్మ. అతని భయం చేతనే అగ్ని దహిస్తుంది. అతని భయంవల్లే సూర్యుడు ప్రకాశిస్తాడు. అతని భయం వల్లే ఇంద్రుడూ, వాయుదేవుడూ, అయిదవదైన మృత్యుదేవతా కూడా తమతమ విధులను అనుసరించి పరుగులు పెడతారు. ఆ బ్రహ్మాన్ని ఇక్కడే, ఈ శరీర పతనానికి పూర్వమే సాక్షాత్కరించుకోగలిగితే మానవుడు ఈ సంసారబంధం నుండి విముక్తుడవుతాడు. లేకపోతే సృష్టి లోని అనేక లోకాలలో మళ్లీ మళ్లీ శరీరధారణం చేయాల్సి వస్తుంది. అతని రూపం కనుచూపు మేరలో లేదు. ఈ కన్నులతో ఎవరూ అతనిని చూడలేరు. హృదయంలో వుండి, మనస్సును శాసించే బుద్ధిస్ఫూర్తిచేత అతడు ప్రకటితుడవుతాడు. అతనిని తెలుసుకున్నవారు అమరులవుతారు. మనస్సుతో సహా పంచేంద్రియాలూ ఎప్పుడు ఆత్మలో నిశ్చలంగా నిలిచిపోతాయో, బుద్ధి కూడా ఎప్పుడు నిశ్చలమైపోతోందో.. ఆ స్థితినే పరమపదమని అంటారు. హృదయంలో దాగి వున్న సకల వాంఛలు నిర్మూలించబడినప్పుడు మరణశీలియైన మానవుడు అమరుడవుతాడు. ఈ శరీరం వుండగానే బ్రహ్మప్రాప్తిని పొందుతాడు. ఇలా యముడి వద్ద జ్ఞానము, యోగమును అంతటినీ సమగ్రంగా ఉపదేశం పొంది. నచికేతుడు అన్ని మాలిన్యాలనుండి ప్రక్షాళితుడై, మృత్యురహితుడై, బ్రహ్మప్రాప్తినందాడు. ఆత్మను తెలుసుకున్న ఎవరైనా కూడా అలాగే బ్రహ్మప్రాప్తి పొందుతారు అని ఉపనిషత్ ఫలమును తెలియచేసి ముగుస్తుంది.

స్వస్తి

# కఠోపనిషత్

ఓం సహనావవతు, సహనౌ భునక్తు, సహవీర్యం కరవావహై,
తేజస్వినావధీతమస్తు, మా విద్విషావహై॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

ఓం ఉశన్ హ వై వాజశ్రవసః సర్వవేదసం దదౌ।
తస్య హ నచికేతా నామ పుత్ర ఆస ॥ ॥ 1 ॥

తంహకుమారంసంతందక్షిణాసు
నీయమానాసు శ్రద్ధావివేశ సోఽమన్యత॥ ॥ 2 ॥

పీతోదకా జగ్ధతృణా దుగ్ధదోహా నిరింద్రియాః।
అనందా నామ తే లోకాస్తాన్ స గచ్ఛతి తా దదత్ ॥ ॥ 3 ॥

స హోవాచ పితరం తత కస్మై మాం దాస్యసీతి।
ద్వితీయం తృతీయం తంహోవాచమృత్యవేత్వాదదామీతి ॥ ॥ 4 ॥

బహూనామేమి ప్రథమో బహూనామేమి మధ్యమః ।
కింస్విద్యమస్యకర్తవ్యంయన్మయాఽద్యకరిష్యతి ॥ ॥ 5 ॥

అనుపశ్య యథా పూర్వే ప్రతిపశ్య తథాఽపరే।
సస్యమివ మర్త్యః పచ్యతే సస్యమివాజాయతే పునః ॥ ॥ 6 ॥

వైశ్వానరః ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాన్।
తస్యైతాంశాంతింకుర్వంతిహరవైవస్వతోదకమ్ ॥ ॥ 7 ॥

ఆశాప్రతీక్షే సంగతంసూనృతాం చేష్టాపూర్తే పుత్రపశూంశ్చసర్వాన్।
ఏతద్వృంక్తే పురుషస్యాల్పమేధసో యస్యానశ్నన్వసతి బ్రాహ్మణో గృహే॥ ॥ 8 ॥

తిస్రో రాత్రీర్యదవాత్సీర్గృహే మేఽనశ్నన్ బ్రహ్మన్నతిథిర్నమస్యః।
నమస్తేఽస్తు బ్రహ్మన్ స్వస్తి మేఽస్తుతస్మాత్ప్రతి త్రీన్వరాన్వృణీష్వ॥ ॥ 9 ॥

శాంతసంకల్పః సుమనా యథా స్యాద్ వీతమన్యుర్గౌతమో మాఽభి మృత్యో।
త్వత్ప్రసృష్టం మాఽభివదేత్ప్రతీత ఏతత్ త్రయాణాం ప్రథమం వరం వృణే॥ ॥ 10 ॥

యథా పురస్తాద్ భవితా ప్రతీత ఔద్దాలకిరారుణిర్మత్ప్రసృష్టః।
సుఖంరాత్రీఃశయితావీతమన్యుః త్వాం దదృశివాన్మృత్యుముఖాత్ ప్రముక్తమ్ ॥ ॥ 11 ॥

స్వర్గే లోకే న భయం కించనాస్తి న తత్ర త్వం న జరయా బిభేతి।
ఉభే తీర్త్వాఽశనాయాపిపాసే శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥ ॥ 12 ॥

స త్వమగ్నింస్వర్గ్యమధ్యేషిమృత్యో ప్రబ్రూహి త్వంశ్రద్దధానాయమహ్యమ్।
స్వర్గలోకా అమృతత్వం భజంతఏతద్ ద్వితీయేన వృణే వరేణ ॥ ॥ 13 ॥

ప్ర తే బ్రవీమి తదు మే నిబోధ స్వర్గ్యమగ్నిం నచికేతః ప్రజానన్ ।
అనంతలోకాప్తిమథో ప్రతిష్ఠామ్ విద్ధి త్వమేతం నిహితం గుహాయామ్ ॥ ॥ 14 ॥

లోకాదిమగ్నిం తమువాచ తస్మై యా ఇష్టకా యావతీర్వా యథా వా ।
స చాపి తత్ప్రత్యవదద్యథోక్తమ్ అథాస్య మృత్యుః పునరేవాహ తుష్టః ॥ ॥ 15 ॥

తమబ్రవీత్ ప్రీయమాణో మహాత్మా వరం తవేహాద్య దదామి భూయః ।
తవైవ నామ్నా భవితాఽయమగ్నిః సృంకాం చేమామనేకరూపాం గృహాణ ॥ ॥ 16 ॥

త్రిణాచికేతస్త్రిభిరేత్య సంధిమ్ త్రికర్మకృత్తరతి జన్మమృత్యూ ।
బ్రహ్మజజ్ఞం దేవమీడ్యం విదిత్వా నిచాయ్యేమాంశాంతిమత్యంతమేతి ॥ ॥ 17 ॥

త్రిణాచికేతస్త్రయమేతద్విదిత్వా య ఏవం విద్వాంశ్చినుతేనాచికేతమ్ ।
స మృత్యుపాశాన్ పురతః ప్రణోద్య శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥ ॥ 18 ॥

ఏష తేఽగ్నిర్నచికేతః స్వర్గ్యో యమవృణీథా ద్వితీయేన వరేణ ।
ఏతమగ్నిం తవైవ ప్రవక్ష్యంతి జనాసః తృతీయం వరం నచికేతో వృణీష్వ ॥ ॥ 19 ॥

యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేఽస్తీత్యేకే నాయమస్తీతి చైకే।
ఏతద్విద్యామనుశిష్టస్త్వయాఽహమ్ వరాణామేష వరస్తృతీయః ॥ ॥ 20 ॥

దేవైరత్రాపి విచికిత్సితం పురా న హి సువిజ్ఞేయమణురేష ధర్మః।
అన్యం వరం నచికేతో వృణీష్వ మా మోపరోత్సీరతి మా సృజైనమ్ ॥ ॥ 21 ॥

దేవైరత్రాపి విచికిత్సితం కిల త్వం చ మృత్యో యన్న సువిజ్ఞేయమాత్థ।
వక్తా చాస్య త్వాదృగన్యో న లభ్యో నాన్యో వరస్తుల్య ఏతస్య కశ్చిత్ ॥ ॥ 22 ॥

శతాయుషః పుత్రపౌత్రాన్వృణీష్వా బహూన్పశూన్ హస్తిహిరణ్యమశ్వాన్।
భూమేర్మహదాయతనం వృణీష్వ స్వయం చ జీవ శరదో యావదిచ్ఛసి ॥ ॥ 23 ॥

ఏతత్తుల్యం యది మన్యసే వరమ్ వృణీష్వ విత్తం చిరజీవికాం చ।
మహాభూమౌ నచికేతస్త్వమేధి కామానాం త్వా కామభాజం కరోమి ॥ ॥ 24 ॥

యే యే కామా దుర్లభా మర్త్యలోకే సర్వాన్ కామాంశ్ఛందతఃప్రార్థయస్వ।
ఇమా రామాః సరథాః సతూర్యా న హీదృశా లంభనీయా మనుష్యైః।
ఆభిర్మత్ప్రత్తాభిః పరిచారయస్వ నచికేతో మరణం మాఽనుప్రాక్షీః ॥ ॥ 25 ॥

శ్వోభావా మర్త్యస్య యదంతకైతత్ సర్వేంద్రియాణాం జరయంతి తేజః।
అపి సర్వం జీవితమల్పమేవ తవైవ వాహాస్తవనృత్యగీతే ॥ ॥ 26 ॥

న విత్తేన తర్పణీయో మనుష్యో లప్స్యామహే విత్తమద్రాక్ష్మ చేత్త్వా।
జీవిష్యామో యావదీశిష్యసి త్వమ్ వరస్తు మే వరణీయః స ఏవ ॥ ॥ 27 ॥

అజీర్యతామమృతానాముపేత్య జీర్యన్మర్త్యః క్వధస్థః ప్రజానన్।
అభిధ్యాయన్ వర్ణరతిప్రమోదాన్ అతిదీర్ఘే జీవితే కో రమేత ॥ ॥ 28 ॥

యస్మిన్నిదం విచికిత్సంతి మృత్యో యత్సాంపరాయే మహతి బ్రూహి నస్తత్।
యోఽయం వరో గూఢమనుప్రవిష్టో నాన్యం తస్మాన్నచికేతా వృణీతే ॥ ॥ 29 ॥

### ఇతి కఠోపనిషది ప్రథమాధ్యాయే ప్రథమా వల్లీ

### ద్వితీయ వల్లీ

అన్యచ్ఛ్రేయోఽన్యదుతైవ ప్రేయస్తే ఉభే నానార్థే పురుషంసినీతః।
తయోః శ్రేయ ఆదదానస్య సాధు భవతి హీయతేఽర్థాద్య ఉ ప్రేయో వృణీతే ॥ ॥ 1 ॥

శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేతః తౌ సంపరీత్య వివినక్తి ధీరః।
శ్రేయో హి ధీరోఽభి ప్రేయసో వృణీతే ప్రేయో మందో యోగక్షేమాద్వృణీతే ॥ ॥ 2 ॥

సత్వం ప్రియాన్ప్రియరూపాంశ్చ కామాన్ అభిధ్యాయన్నచికేతోఽత్యస్రాక్షీః।
నైతాం సృంకాం విత్తమయామవాప్తో యస్యాం మజ్జంతి బహవో మనుష్యాః ॥ ॥ 3 ॥

దూరమేతే విపరీతే విషూచీ అవిద్యా యా చ విద్యేతి జ్ఞాతా।
విద్యాభీప్సినం నచికేతసం మన్యే న త్వా కామా బహవోఽలోలుపంత ॥ ॥ 4 ॥

అవిద్యాయామంతరే వర్తమానాః స్వయం ధీరాః పండితంమన్యమానాః।
దంద్రమ్యమాణాః పరియంతి మూఢా అంధేనైవ నీయమానా యథాంధాః ॥ ॥ 5 ॥

న సాంపరాయః ప్రతిభాతి బాలమ్ ప్రమాద్యంతం విత్తమోహేన మూఢమ్।
అయం లోకో నాస్తి పర ఇతి మానీ పునః పునర్వశమాపద్యతే మే ॥ ॥ 6 ॥

శ్రవణాయాపి బహుభిర్యో నలభ్యః శృణ్వంతోఽపి బహవో యం న విద్యుః।
ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధా ఆశ్చర్యో జ్ఞాతా కుశలానుశిష్టః ॥ ॥ 7 ॥

న నరేణావరేణ ప్రోక్త ఏష సువిజ్ఞేయో బహుధా చింత్యమానః।
అనన్యప్రోక్తే గతిరత్ర నాస్తి అణీయాన్ హ్యతర్క్యమణుప్రమాణాత్ ॥ ॥ 8 ॥

నైషా తర్కేణ మతిరాపనేయా ప్రోక్తాన్యేనైవ సుజ్ఞానాయ ప్రేష్ఠ।
యాం త్వమాపః సత్యధృతిర్బతాసి త్వాదృఙ్నో భూయాన్నచికేతః ప్రష్టా ॥ ॥ 9 ॥

జానామ్యహం శేవధిరిత్యనిత్యమ్ న హ్యధ్రువైః ప్రాప్యతే హి ధ్రువం తత్।
తతో మయా నాచికేతశ్చితోఽగ్నిః అనిత్యైర్ద్రవ్యైః ప్రాప్తవానస్మి నిత్యమ్ ॥ ॥ 10 ॥

కామస్యాప్తిం జగతః ప్రతిష్ఠామ్ క్రతోరానంత్యమభయస్య పారమ్।
స్తోమమహదురుగాయం ప్రతిష్ఠాం దృష్ట్వా ధృత్యా ధీరో నచికేతోఽత్యస్రాక్షీః ॥ ॥ 11 ॥

తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టమ్ గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్।
అధ్యాత్మయోగాధిగమేన దేవమ్ మత్వా ధీరో హర్షశోకౌ జహాతి ॥ ॥ 12 ॥

ఏతచ్ఛ్రుత్వా సంపరిగృహ్య మర్త్యః ప్రగృహ్య ధర్మ్యమణుమేతమాప్య।
స మోదతే మోదనీయంహిలబ్ధ్వా వివృతంసద్మనచికేతసంమన్యే ॥ ॥ 13 ॥

అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మా దన్యత్రాస్మాత్కృతాకృతాత్।
అన్యత్ర భూతాచ్చ భవ్యాచ్చ యత్తత్పశ్యతి తద్వద ॥ ॥ 14 ॥

సర్వే వేదాయత్పదమామనంతి తపాంసి సర్వాణి చ యద్వదంతి।
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి తత్తే పదంసంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్ ॥ ॥ 15 ॥

ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ ఏతద్ధ్యేవాక్షరం పరమ్।
ఏతద్ధ్యేవాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్య తత్ ॥ ॥ 16 ॥

ఏతదాలంబనంశ్రేష్ఠమేతదాలంబనంపరమ్।
ఏతదాలంబనం జ్ఞాత్వా బ్రహ్మలోకే మహీయతే ॥ ॥ 17 ॥

న జాయతే మ్రియతే వా విపశ్చిన్నాయం కుతశ్చిన్న బభూవ కశ్చిత్।
అజో నిత్యః శాశ్వతోఽయం పురాణోన హన్యతే హన్యమానే శరీరే ॥ ॥ 18 ॥

హంతా చేన్మన్యతే హంతుంహతశ్చేన్మన్యతేహతమ్।
ఉభౌ తౌ న విజానీతో నాయంహంతినహన్యతే ॥ ॥ 19 ॥

అణోరణీయాన్మహతో మహీయానాత్మాఽస్య జంతోర్నిహితో గుహాయామ్।
తమక్రతుః పశ్యతి వీతశోకోధాతుఃప్రసాదాన్మహిమానమాత్మనః ॥ ॥ 20 ॥

ఆసీనో దూరం వ్రజతి శయానో యాతి సర్వతః।
కస్తం మదామదం దేవం మదన్యోజ్ఞాతుమర్హతి ॥ ॥ 21 ॥

అశరీరంశరీరేష్వనవస్థేష్వవస్థితమ్।
మహాంతం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి ॥ ॥ 22 ॥

నాయమాత్మా ప్రవచనేన లభ్యోన మేధయా న బహునా శ్రుతేన।
యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వృణుతే తనూంస్వామ్ ॥ ॥ 23 ॥

నావిరతో దుశ్చరితాన్నాశాంతో నాసమాహితః।
నాశాంతమానసో వాఽపి ప్రజ్ఞానేనైనమాప్నుయాత్ ॥ ॥ 24 ॥

యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవత ఓదనమ్।
మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః ॥ ॥ 25 ॥

**ఇతి కఠోపనిషది ప్రథమాధ్యాయే ద్వితీయా వల్లీ**

## తృతీయ వల్లీ

ఋతం పిబంతౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధే।
ఛాయాతపౌ బ్రహ్మవిదో వదంతి పంచాగ్నయో యే చ త్రిణాచికేతాః ॥ ॥ 1 ॥

యః సేతురీజానానామక్షరం బ్రహ్మ యత్ పరమ్।
అభయం తితీర్షతాం పారం నాచికేతంశకేమహి ॥ ॥ 2 ॥

ఆత్మానంరథినంవిద్ధిశరీరంరథమేవతు।
బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ ॥ ॥ 3 ॥

ఇంద్రియాణి హయానాహుర్విషయాంస్తేషుగోచరాన్।
ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః ॥ ॥ 4 ॥

యస్త్వవిజ్ఞానవాన్భవత్యయుక్తేన మనసా సదా।
తస్యేంద్రియాణ్యవశ్యాని దుష్టాశ్వా ఇవ సారథేః ॥ ॥ 5 ॥

యస్తు విజ్ఞానవాన్భవతి యుక్తేన మనసా సదా।
తస్యేంద్రియాణి వశ్యాని సదశ్వా ఇవ సారథేః ॥ ॥ 6 ॥

యస్త్వవిజ్ఞానవాన్భవత్యమనస్కః సదాఽశుచిః।
న స తత్పదమాప్నోతి సంసారం చాధిగచ్ఛతి ॥ ॥ 7 ॥

యస్తు విజ్ఞానవాన్భవతి సమనస్కః సదా శుచిః।
స తు తత్పదమాప్నోతి యస్మాద్భూయో న జాయతే ॥ ॥ 8 ॥

విజ్ఞానసారథిర్యస్తు మనః ప్రగ్రహవాన్నరః।
సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ॥ ॥ 9 ॥

ఇంద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః।
మనసశ్చ పరా బుద్ధిర్బుద్ధేరాత్మా మహాన్పరః ॥ ॥ 10 ॥

మహతః పరమవ్యక్తమవ్యక్తాత్పురుషః పరః।
పురుషాన్న పరం కించిత్సాకాష్ఠా సా పరా గతిః ॥ ॥ 11 ॥

ఏష సర్వేషు భూతేషు గూఢోఽఽత్మా న ప్రకాశతే।
దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః ॥ ॥ 12 ॥

యచ్ఛేద్వాఙ్మనసీ ప్రాజ్ఞస్తద్యచ్ఛేజ్జ్ఞాన ఆత్మని।
జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్తద్యచ్ఛేచ్ఛాంత ఆత్మని ॥ ॥ 13 ॥

ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత।
క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్కవయో వదంతి ॥ ॥ 14 ॥

అశబ్దమస్పర్శమరూపమవ్యయమ్ తథాఽరసం నిత్యమగంధవచ్చ యత్।
అనాద్యనంతం మహతః పరం ధ్రువమ్ నిచాయ్య తన్మృత్యుముఖాత్ ప్రముచ్యతే॥ ॥15॥

నాచికేతముపాఖ్యానం మృత్యుప్రోక్తంసనాతనమ్।
ఉక్త్వా శ్రుత్వా చ మేధావీ బ్రహ్మలోకే మహీయతే ॥ ॥ 16 ॥

య ఇమం పరమం గుహ్యం శ్రావయేద్ బ్రహ్మసంసది।
ప్రయతః శ్రాద్ధకాలే వా తదానంత్యాయ కల్పతే।
తదానంత్యాయ కల్పత ఇతి ॥ ॥ 17 ॥

**ఇతి కఠోపనిషది ప్రథమాధ్యాయే తృతీయా వల్లీ**

**ప్రథమాధ్యాయః సమాప్తః**

## ద్వితీయాధ్యాయః

### చతుర్థ వల్లీ

పరాంచి ఖాని వ్యతృణత్ స్వయంభూస్తస్మాత్పరాఙ్పశ్యతి నాంతరాత్మన్।
కశ్చిద్ధీరః ప్రత్యగాత్మానమైక్షదావృత్తచక్షురమృతత్వమిచ్ఛన్ ॥ ॥ 1 ॥

పరాచః కామాననుయంతి బాలాస్తే మృత్యోర్యంతి వితతస్య పాశమ్।
అథ ధీరా అమృతత్వం విదిత్వాధ్రువమధ్రువేష్విహ న ప్రార్థయంతే ॥ ॥ 2 ॥

యేన రూపం రసం గంధం శబ్దాన్ స్పర్శాంశ్చ మైథునాన్।
ఏతేనైవ విజానాతి కిమత్ర పరిశిష్యతే। ఏతద్వై తత్ ॥ ॥ 3 ॥

స్వప్నాంతం జాగరితాంతం చోభౌ యేనానుపశ్యతి।
మహాంతం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి ॥ ॥ 4 ॥

య ఇమం మధ్వదం వేద ఆత్మానం జీవమంతికాత్।
ఈశానం భూతభవ్యస్య న తతో విజుగుప్సతే। ఏతద్వై తత్ ॥ ॥ 5 ॥

యః పూర్వం తపసో జాతమద్భ్యః పూర్వమజాయత।
గుహాం ప్రవిశ్య తిష్ఠంతం యో భూతేభిర్వ్యపశ్యత। ఏతద్వై తత్ ॥ ॥ 6 ॥

యా ప్రాణేన సంభవత్యదితిర్దేవతామయీ।
గుహాం ప్రవిశ్య తిష్ఠంతీం యా భూతేభిర్వ్యజాయత। ఏతద్వై తత్ ॥ ॥ 7 ॥

అరణ్యోర్నిహితో జాతవేదా గర్భ ఇవ సుభృతో గర్భిణీభిః।
దివే దివ ఈడ్యో జాగృవద్భిర్హవిష్మద్భిర్మనుష్యేభిరగ్నిః। ఏతద్వై తత్ ॥ ॥ 8 ॥

యతశ్చోదేతి సూర్యోఽస్తం యత్ర చ గచ్ఛతి।
తం దేవాః సర్వేఽర్పితాస్తదు నాత్యేతి కశ్చన। ఏతద్వై తత్ ॥ ॥ 9 ॥

యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ।
మృత్యోః స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి ॥ ॥ 10 ॥

మనసైవేదమాప్తవ్యం నేహ నానాఽస్తి కించన।
మృత్యోః స మృత్యుం గచ్ఛతి య ఇహ నానేవ పశ్యతి ॥ ॥ 11 ॥

అంగుష్ఠమాత్రః పురుషో మధ్య ఆత్మని తిష్ఠతి।
ఈశానో భూతభవ్యస్య న తతే విజుగుప్సతే। ఏతద్వై తత్ ॥ ॥ 12 ॥

అంగుష్ఠమాత్రః పురుషో జ్యోతిరివాధూమకః।
ఈశానో భూతభవ్యస్య స ఏవాద్య స ఉ విశ్వః। ఏతద్వై తత్ ॥ ॥ 13 ॥

యథోదకం దుర్గే వృష్టం పర్వతేషు విధావతి।
ఏవం ధర్మాన్ పృథక్ పశ్యంస్తానేవానువిధావతి ॥ ॥ 14 ॥

యథోదకం శుద్ధే శుద్ధమాసిక్తం తాదృగేవ భవతి।
ఏవం మునేర్విజానత ఆత్మా భవతి గౌతమ ॥ ॥ 15 ॥

## ఇతి కఠోపనిషది చతుర్థవల్లీ

## పంచమీ వల్లీ

పురమేకాదశద్వారమజస్యావక్రచేతసః।
అనుష్ఠాయ న శోచతి విముక్తశ్చ విముచ్యతే। ఏతద్వై తత్ ॥ ॥ 1 ॥

హంసఃశుచిషద్వసురంతరిక్షసద్ధోతా వేదిషదతిథిర్దురోణసత్।
నృషద్వరసదృతసద్వ్యోమసదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥ ॥ 2 ॥

ఊర్ధ్వం ప్రాణమున్నయత్యపానం ప్రత్యగస్యతి।
మధ్యే వామనమాసీనం విశ్వే దేవా ఉపాసతే ॥ ॥ 3 ॥

అస్య విస్రంసమానస్య శరీరస్థస్య దేహినః।
దేహాద్విముచ్యమానస్య కిమత్ర పరిశిష్యతే। ఏతద్వై తత్ ॥ ॥ 4 ॥

న ప్రాణేన నాపానేన మర్త్యో జీవతి కశ్చన।
ఇతరేణ తు జీవంతి యస్మిన్నేతావుపాశ్రితౌ ॥ ॥ 5 ॥

హంత త ఇదం ప్రవక్ష్యామి గుహ్యం బ్రహ్మ సనాతనమ్।
యథా చ మరణం ప్రాప్య ఆత్మా భవతి గౌతమ ॥ ॥ 6 ॥

యోనిమన్యే ప్రపద్యంతే శరీరత్వాయ దేహినః।
స్థాణుమన్యేఽనుసంయంతి యథాకర్మ యథాశ్రుతమ్ ॥ ॥ 7 ॥

య ఏష సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః।
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే।
తస్మిన్ లోకాఃశ్రితాఃసర్వేతదునాత్యేతికశ్చన। ఏతద్వైతత్ ॥ ॥ 8 ॥

అగ్నిర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ।
ఏకస్తథా సర్వభూతాంతరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥ ॥ 9 ॥

వాయుర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ।
ఏకస్తథా సర్వభూతాంతరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥ ॥ 10 ॥

సూర్యో యథా సర్వలోకస్య చక్షుః న లిప్యతే చాక్షుషైర్బాహ్యదోషైః।
ఏకస్తథా సర్వభూతాంతరాత్మా న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః ॥ ॥ 11 ॥

ఏకో వశీ సర్వభూతాంతరాత్మా ఏకం రూపం బహుధా యః కరోతి।
తమాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరాః తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్॥ ॥ 12 ॥

నిత్యోఽనిత్యానాం చేతనశ్చేతనానామ్ ఏకో బహూనాం యో విదధాతి కామాన్।
తమాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరాః తేషాం శాంతిః  శాశ్వతీ నేతరేషామ్॥  ॥ 13 ॥

తదేతదితి మన్యంతేఽనిర్దేశ్యం పరమం సుఖమ్।
కథం ను తద్విజానీయాం కిము భాతి విభాతి వా ॥ ॥ 14 ॥

న తత్ర సూర్యో భాతి న చంద్రతారకమ్నేమా విద్యుతో భాంతి కుతోఽయమగ్నిః।
తమేవ భాంతమనుభాతి సర్వమ్తస్య భాసా సర్వమిదం విభాతి ॥ ॥ 15 ॥

## ఇతి కఠోపనిషది పంచమీ వల్లీ

## షష్ఠీ వల్లీ

ఊర్ధ్వమూలోఽవాక్శాఖ ఏషోఽశ్వత్థః సనాతనః।
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే।
తస్మింల్లోకాఃశ్రితాఃసర్వేతదునాత్యేతికశ్చన। ఏతద్వైతత్ ॥ ॥ 1 ॥

యదిదం కిం చ జగత్ సర్వం ప్రాణ ఏజతి నిఃసృతమ్।
మహద్భయం వజ్రముద్యతం య ఏతద్విదురమృతాస్తే భవంతి ॥ ॥ 2 ॥

భయాదస్యాగ్నిస్తపతి భయాత్తపతి సూర్యః।
భయాదింద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పంచమః ॥ ॥ 3 ॥

ఇహ చేదశకద్బోద్ధుం ప్రాక్షరీరస్య విస్రసః।
తతః సర్గేషు లోకేషు శరీరత్వాయ కల్పతే ॥ ॥ 4 ॥

యథాదర్శే తథాఽఽత్మని యథా స్వప్నే తథా పితృలోకే।
యథాఽప్సు పరీవ దదృశే తథా గంధర్వలోకే ఛాయాతపయోరివ బ్రహ్మలోకే ॥ ॥ 5 ॥

ఇంద్రియాణాం పృథగ్భావముదయాస్తమయౌ చ యత్।
పృథగుత్పద్యమానానాం మత్వా ధీరో న శోచతి ॥ ॥ 6 ॥

ఇంద్రియేభ్యః పరం మనో మనసః సత్త్వముత్తమమ్।
సత్త్వాదధి మహానాత్మా మహతోఽవ్యక్తముత్తమమ్ ॥ ॥ 7 ॥

అవ్యక్తాత్తు పరః పురుషో వ్యాపకోఽలింగ ఏవ చ।
యం జ్ఞాత్వా ముచ్యతే జంతురమృతత్వం చ గచ్ఛతి ॥ ॥ 8 ॥

న సందృశే తిష్ఠతి రూపమస్యన చక్షుషా పశ్యతి కశ్చనైనమ్।
హృదా మనీషా మనసాఽభిక్లృప్తో య ఏతద్విదురమృతాస్తే భవంతి ॥ ॥ 9 ॥

యదా పంచావతిష్ఠంతే జ్ఞానాని మనసా సహ।
బుద్ధిశ్చ న విచేష్టతే తామాహుః పరమాం గతిమ్ ॥ ॥ 10 ॥

తాం యోగమితి మన్యంతే స్థిరామింద్రియధారణామ్।
అప్రమత్తస్తదా భవతి యోగో హి ప్రభవాప్యయౌ ॥ ॥ 11 ॥

నైవ వాచా న మనసా ప్రాప్తుం శక్యో న చక్షుషా।
అస్తీతి బ్రువతోఽన్యత్ర కథం తదుపలభ్యతే ॥ ॥ 12 ॥

అస్తీత్యేవోపలబ్ధవ్యస్తత్త్వభావేన చోభయోః।
అస్తీత్యేవోపలబ్ధస్య తత్త్వభావః ప్రసీదతి ॥ ॥ 13 ॥

యదా సర్వే ప్రముచ్యంతే కామాయేఽస్య హృది శ్రితాః।
అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే ॥ ॥ 14 ॥

యదా సర్వే ప్రభిద్యంతే హృదయస్యేహ గ్రంథయః।
అథ మర్త్యోఽమృతో భవత్యేతావద్ధ్యనుశాసనం ॥ ॥ 15 ॥

శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధానమభినిఃసృతైకా।
తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవంతి ॥ ॥ 16 ॥

అంగుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మా సదా జనానాం హృదయే సంనివిష్టః।
తం స్వాచ్ఛరీరాత్ప్రవృహేన్ముంజాదివేషీకాం ధైర్యేణ।
తం విద్యాచ్ఛుక్రమమృతం తం విద్యాచ్ఛుక్రమమృతమితి ॥ ॥ 17 ॥

మృత్యుప్రోక్తాం నచికేతోఽథ లబ్ధ్వా విద్యామేతాం యోగవిధిం చ కృత్స్నమ్।
బ్రహ్మప్రాప్తో విరజోఽభూద్విమృత్యురన్యోఽప్యేవం యో విదధ్యాత్మమేవ॥ ॥ 18 ॥

సహ నావవతు। సహ నౌ భునక్తు। సహ వీర్యం కరవావహై।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥ ॥ 19 ॥

**ఇతి కఠోపనిషది షష్ఠీ వల్లీ**
**ద్వితీయాఽధ్యాయః సమాప్తః**

ఓం సహనావవతు, సహనౌ భునక్తు, సహవీర్యం కరవావహై,
తేజస్వినావధీతమస్తు, మా విద్విషావహై॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి కఠోపనిషత్ సమాప్తః**